క్లుప్తంగా

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్ : దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం తపాలా శాఖలో అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు భారీగా పెరిగాయని, ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ కోరారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో బ్రాంచ్ పోస్టల్ ఆఫీసును ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రజలు పొదుపు పథకాల్లో భాగస్వాములు కావాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సవరిస్తుందని, ఇందులో భాగంగా 1 జనవరి 2023 నుంచి పోస్టల్ ఆఫీసు వడ్డీ రేట్లు భారీగా పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఒ జి. కోటయ్య, బీపీఎంలు, ఏబీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



స్థలాన్ని పరిశీలిస్తున్న రాజీవ్‌సాగర్

తుంగతుర్తి : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో అయ్యప్ప సన్నిధాన నిర్మాణానికి, స్థల సేకరణకు తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ బుధవారం రూ.2లక్షల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు మహేందర్, నాగరాజు, దుర్గారాజు, సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో నాలుగు గొర్రెలు మృతి

నాగారం : కుక్కల దాడిలో నాలుగు గొర్రెలు మృతి చెందిన సంఘటన నర్సింహులగూడెంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన లింగంపల్లి ఎల్లయ్య రోజువారిగానే తన గొర్రెలను మేపుకొని వచ్చి సాయంత్రం తన ఇంటి సమీపంలో ఉన్న గొర్రెల దొడ్డిలో తోలాడు. రాత్రి 11గంటల సమయంలో సుమారు 10 కుక్కలు గొర్రెల దొడ్డిలోకి చొరబడి గొర్రెల మందపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చడంతో నాలుగు గొర్లు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

నాగారం : విద్యుత్‌ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన వర్ధమానుకోటలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతు గంట మహేష్ రోజువారిగానే తన ఎద్దులను వ్యవసాయ క్షేత్రానికి మేతకు తోలుకెళ్లాడు. ఈ క్రమంలో ఎద్దు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎద్దు తలకు తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఎద్దు విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని బాధితుడు వాపోయారు.

నారాయణ మృతికి సంతాపం

ఆత్మకూరు (ఎస్) : మండలపరిధిలోని గట్టికల్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మన్నూరి నారాయణ ఇటీవల అనారోగ్యం మృతి చెందాడు. దీంతో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కాకి కృపాకర్ రెడ్డి బుధవారం గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నెమ్మికల్లు మాజీ సర్పంచ్ గోపగాని సత్యం, బొప్పారం మాజీ సర్పంచ్ భాషపంగ సత్యం, గంపల లింగయ్య పేరం రాములు, నారగాని రాములు, శంభర్ నాయక్, బిక్కు, సుందర్, కొణతం వెంకట రెడ్డి, పొన్నం శ్రీను, ఏపూర్ మహ్మద్, బొల్లికొండ భిక్షం, బీరవెల్లి రాంరెడ్డి పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నూతనకల్ : సూర్యాపేట-నూతనకల్ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ మాట్లాడారు. కాంట్రాక్టర్ రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరన్న, ఉప్పలయ్య, ఉస్మాన్ పాల్గొన్నారు.

దొడ్డు యూరియా సరఫరా చేయాలి

మునగాల : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మార్క్‌ఫెడ్ ద్వారా దొడ్డు యూరియా సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని కొక్కిరేణిలో నిర్వహించిన రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర దొడ్డు యూరియా దొరుకుతున్నా పీహెచ్‌సీలలో మాత్రం సన్న యూరియా ఇవ్వడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.

జాతీయ ఓటరు దినోత్సవం



దురాజ్‌పల్లి : కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



సూర్యాపేట టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు

దురాజ్‌పల్లి : ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్, ఏఓ శ్రీదేవి, పర్యవేక్షకులు సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ

సూర్యాపేటటౌన్ : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నర్సింహారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్.లింగస్వామి, సరస్వతి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణివెంకన్న రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఆయా ప్రభుత్వ కార్యాలయల్లో, గ్రామపంచాయతీల్లో జాతీయ ఓటరు ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఆర్ఐ లక్ష్మీనర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, ఏపీఓ రవికుమార్, ఈసీ ముక్కంటి, కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ ఎండీ. జమీరుద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్ అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కోసం మోడల్ పోలింగ్ నిర్వహించారు.

తుంగతుర్తి : భారతదేశంలో ఓటు పవిత్రమైందని, దాని విలువ వెలకట్టలేనిదని తహసీల్దార్ రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, అధికారులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ శ్రీకాంత్, ఆర్ఐలు మహ్మద్‌అలీ, రవీందర్‌రెడ్డి, హెచ్ఎం యాకయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, శ్రీనివాస్, సహదేవ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తిరుమలగిరి మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమణారెడ్డి ఓటర్లచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో తహసీల్దార్ అమీన్‌సింగ్ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు పెన్నులు అందజేశారు.

అర్వపల్లి : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కుంచమర్తిలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, అర్వపల్లిలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, కొమ్మాలలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డిలు ప్రతిజ్ఞ చేశారు. ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ఉగ్గం ఉపేంద్రలింగరాజు, గంగధరి వెంకటమ్మ, ఆర్ఐ కర్ణాకర్, హెచ్ఎంలు యాకలక్ష్మి, రత్నకుమారి, నారాయణ, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, నర్సింగ విజయ్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

చివ్వెంల : విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని బాలల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వట్టిఖమ్మంపహాడ్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్ పోలింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అధికారుల విధులపై వివరించారు.



నాగారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



నూతనకల్‌లో..



తుంగతుర్తిలోని జెడ్పీహెచ్ఎస్‌లో..



తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో..



అర్వపల్లి : కుంచమర్తిలో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో మాక్ పోలింగ్‌లో పాల్గొంటున్న విద్యార్థులు

నిధులు విడుదల చేయాలని వినతి

దురాజ్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు కోసం కేటాయించిన రూ.17,700 కోట్లను వెంటనే విడుదల చేయాలని, రాజకీయాలకు అతీతంగా దళిత బంధు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలో 1500 మందికి దళిత బంధు ఇస్తామని చెప్పి 500 మందికి ఇవ్వాలని నిర్ణయించడం సరికాదన్నారు. లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల మంజూరు పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి పెండిగ నాగమణి, దేవరకొండ యాదగిరి, దుర్గారావు, ఇరుగు రమణ, బత్తుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అంధత్వ రహితమే లక్ష్యంగా 'కంటి వెలుగు'



నూతనకల్ : కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్

నూతనకల్ : అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పరీక్షలు చేసి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ. జమీరుద్దీన్, మండల వైద్యాధికారి అశ్రిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీఓ ఉమేష్‌చారి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్ఓ ఎల్. చరణ్, కార్యదర్శి నెహ్రూ, వేణు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

నాగారం : అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీఓ జి.శోభారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రజలు తమకు కేటాయించిన తేదీన వచ్చి కంటి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం కంటి వెలుగు శిబిరంలో 106 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 23 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, ఎంపీఓ ధార శ్రీనివాస్, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, అప్తోమెటిస్ట్ డాక్టర్ కె.ఉమ, వైద్య సిబ్బంది వినోద, ధనమ్మ, యాదగిరి, నాగమణి, ఆశలు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై కళాకారుల ప్రదర్శన

అర్వపల్లి : ఆర్టీసీ ప్రజల కోసం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ బుధవారం అర్వపల్లిలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో సూర్యాపేట ఆర్టీసీ డీఎం సురేందర్, సీఐ నాగశ్రీ, ఎస్‌టీఐ నిర్మల, టీఐ రాఘవులు, ఫణి, భూపతి రమేష్, కళాకారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి : ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ కోరారు. బుధవారం తిరుమలగిరిలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్, యాదగిరి, యాకూబ్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

నాగారం : టీఎస్ ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ డి.సురేందర్ అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఆర్టీసీ సేవలపై ప్రజలకు కళాబృందంచే అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు ఆర్టీసీ సంస్థ పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు నాగశ్రీ, నిర్మల, రాఘవులు, జానీ, భూపతి రమేష్, అనంతుల శ్రీనివాస్, ఆకుల యుగేందర్, కళాకారులు సీహెచ్ సంపత్, గోపన్న, సురేందర్, శ్రీహరి, స్వామి, రామారావు, వెంకటేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ఆర్టీసీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



జాజిరెడ్డిగూడెంలో స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మన్నె రేణుక, నాయకులు

అర్వపల్లి : పార్టీ పటిష్టత కోసం పనిచేసే కార్యకర్తలు, నాయకులకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో బుధవారం బీఆర్‌ఎస్ నాయకుడు ఇరుగు సోమనర్సయ్య స్థూపాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే ఇటీవల మరణించిన బీఆర్‌ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, నాయకులు సోమిరెడ్డి, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీను, కె. నాగరాజు, ఎం. శేఖర్, మహేష్, యాదయ్య, సందీప్, ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న కల్లేపల్లి నరేష్

భానుపురి : ఆమ్ ఆద్మీ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లేపల్లి నరేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 15న నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు ఆమ్ ఆద్మీ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ అఫ్జల్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ నాయకులు కొచ్చెర్ల మధు, రాకేష్, దేవా, నరేష్, సంజయ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉర్సు

సూర్యాపేట రూరల్ : కాసరబాద శివారులో ఉన్న హజ్రత్ సయ్యద్ జాన్ పాక్ షాయిద్ షా, మోహిన్ షా దర్గా(దంతాల దర్గా) ఉర్సును ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దంతాల కుటుంబ సభ్యులు తెలిపారు. దంతాల కుటుంబం నుంచి దర్గాకు గంధం రాకతో ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి.

గీత పనివారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నూతనకల్ : రాష్ట్ర గీతపనివారల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకుడు తొట్ల ప్రభాకర్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కనకటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ



తిరుమలగిరి : విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేస్తున్న మండల విద్యాధికారి ఐ.శాంతయ్య



విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్ కోరా రు. బుధవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హిందీ డిక్షనరీలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అశోక్‌రెడ్డి, హిందీ ఉపాధ్యాయుడు హకీం, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, వెంకన్న, జానయ్య పాల్గొన్నారు.

తొండ గ్రామంలో టై, బెల్టులు..

తొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మండల విద్యాధికారి ఐ.శాంతయ్య టై, బెల్టులను పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంతో దాత వెంకన్న, హెచ్ఎం వెంకట్, ఉపాధ్యాయులు, సైదులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన వేడుకలు



తుంగతుర్తిలోని డీఆర్ఆర్ఎం పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



మద్దిరాల : కుక్కడం లిటిల్ బర్డ్స్ పాఠశాలలో..

తుంగతుర్తి : మండల కేంద్రంలోని డీఆర్ఆర్ఎం ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్దెల్లి వీరమల్లు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఉమ, మమత, రేణుక, సుజాత పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడం లిటిల్ బర్డ్స్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల, ప్రజాప్రతినిధుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వామిదాసు యాదవ్, ఉపాధ్యాయులు జయ, వాసు, జ్యోతి, శిలివేరు విజిత, నిర్మల, పల్లవి, మమత, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్కారం నరేష్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన కుంభం సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్ల సత్తిరెడ్డి, జంపాల రాజు, పేరాల నవీన్, మంచినీళ్ల మహేందర్, ఆవుల సతీష్, లాజర్, మల్లయ్య, పవన్, వీరయ్య, కనుకు శ్రీను, కృష్ణ, పుల్లయ్య, ప్రవీణ్, ఇమ్రాన్, నరేష్, వెంకన్న, యాదగిరి, సోనారి, నర్సయ్య, యాదగయ్య, నారాయణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని విద్యాశాఖలో సీఆర్పీగా విధులు నిర్వహిస్తున్న అనంతారం గ్రామానికి చెందిన మామిడి సైదులు కుమారుడు కళ్యాణ్ చక్రవర్తి ఇటీవల సాగర్ ఎడమ కాల్వలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. దీంతో మండలంలో విధులు నిర్వహిస్తున్న 82మంది ఉపాధ్యాయులు మృతుడి కుటుంబానికి బుధవారం రూ. 45వేల ఆర్థికసాయాన్ని ఎంఈఓ నకిరేకంటి రవి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనుములపురి శ్రీనయ్య, ఎంఎన్ఓ ధరావత్ వస్రం నాయక్, సంధ్యాల వినోద్, నల్లా శ్రీనివాస్, చంద్రశేఖర్, గవాస్కర్‌రెడ్డి, భద్రారెడ్డి, సైదిరెడ్డి, కృష్ణయ్య, విజయ్, మామిడి వెంకటయ్య, పిచ్చిరెడ్డి, సక్రు, లక్ష్మీనారాయణ, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



నాగారం : ఆర్థికసాయం చేస్తున్న నాయకులు



పెన్‌పహాడ్ : ఆర్థికసాయం చేస్తున్న ఎంఈఓ

గొర్రెల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి



అర్వపల్లిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏఎస్ఐ కృష్ణమూర్తి, జీఎంపీఎస్ నాయకులు



మద్దిరాల : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

అర్వపల్లి : గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జె వినయ్‌యాదవ్ కోరారు. జీఎంపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌లను బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ కేతిరి కృష్ణమూర్తిచే ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ నాయకులు బొడ్డు కృష్ణయ్య యాదవ్, మండల గౌరవ అధ్యక్షుడు మేడబోయిన యాదగిరి, వాక శ్రీను, కాంచాని భద్రి, వజ్జె సాయి, గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : గొల్ల కురుమలు ఐక్యంగా హక్కులను కాపాడుకోవాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు గుండాల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం క్యాలెండర్‌ను డీసీసీ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, బీఆర్‌ఎస్ నాయకుడు వల్లపు రమేష్ యాదవ్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కసనబోయిన లింగయ్య, కోడి నరేష్, మున్న నాగరాజు, అవిలయ్య పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

సూర్యాపేట రూరల్ : పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణ కోసం ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం టేకుమట్ల గ్రామంలో పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పిండిగ పద్మనాగేందర్, వైద్యాధికారులు గోపి, అనిల్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : గానుగబండ గ్రామంలో బుధవారం పశువులకు గర్భకోశ వ్యాధి నిరోధక చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, గోపాల మిత్ర శ్రీనివాస్‌రెడ్డి, రైతులు దుర్గయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల పునఃప్రతిష్ఠ ఉత్సవాలు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు విగ్రహాల పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



బ్యాంక్‌లో డబ్బులు జమ చేస్తున్న బాల్యమిత్రులు

మద్దిరాల : గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వల్లెపు ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో 2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన అతడి చిన్ననాటి మిత్రులు బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఎల్లయ్య కుమారులు రుషి, లోకేష్ పేరు మీద మృతుడి భార్య రజిత సమక్షంలో రూ.60వేలను బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో లాకావత్ హేమంత్, బీసు రాంబాబు, పందిరి శోభన్‌బాబు, ఎస్‌కే.రఫీ, తదితరులు పాల్గొన్నారు.